# దూరవిద్యా కేంద్రం

# CENTRE FOR DISTANCE EDUCATION

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

# POTTI SREERAMULU TELUGU UNIVERSITY

# సమాచార సంపుటి

# P R O S P E C T U S

# 2016 - 2017

ఫోన్స్ : 040-23241923, ఫ్యాక్స్ : 040-23236045

Website: www.teluguuniversity.ac.in

e-mail: distance@teluguuniversity.ac.in

## STAFF OF THE CENTRE FOR DISTANCE EDUCATION

DIRECTOR I/C

**DR. BHAGAVATHULA SETHURAM**

### ADMINISTRATIVE STAFF

SUPERINTENDENT

**DR. N. SUDHAKAR NAIDU**

SENIOR ASSISTANT

**V. PADMA**

JUNIOR ASSISTANTS

**V. SAMPATH KUMAR**

**M. RADHIKA**

DTP OPERATOR

**C. PUSHPALATHA**

### TELEPHONE NUMBERS

1. General Enquiry : 040–23230435, 23230641, Ext: 344, 365, 366
2. Centre for Distance Education : 040–23241923
3. Examination Branch : 040–23230435, 23230641, Ext: 375
4. Fax : 040–23236045
5. Email: distance@teluguuniversity.ac.in
6. website : www.teluguuniversity.ac.in

# దూరవిద్యాకేంద్రం

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004.



**ఆచార్య ఎస్వీ సత్యనారాయణ**

ఉపాధ్యక్షులు

## ఉపాధ్యక్ష వచనం

జీవితమంతా అధ్యయనం చేయాలనే అభిలాష నేడు ప్రతి ఒక్కరిలోనూ ఎక్కువవుతున్నది. వయస్సుతో నిమిత్తం లేకుండా కొత్త విషయాలు తెలుసుకోవాలి, ఆయా రంగాల్లో పరిశోధన ద్వారా ప్రావీణ్యం సంపాదించి పట్టాపొందాలి అనే ధ్యేయంతో పలువురు విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నారు. దీనిని గ్రహించిన విశ్వవిద్యాలయాలు దూరవిద్య ద్వారా పలు నూతన కోర్సులను ప్రారంభించి విద్యార్థులకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నాయి. ఇది విద్యావిధానంలో పెనుమార్పులకు నాంది పలికింది. దీని ప్రభావం గత శతాబ్ది ఉత్తరార్థం నుంచీ ప్రస్ఫుటమవుతూ వస్తున్నది. ఈ పరివర్తన దిశలో దూరవిద్యావిధానాన్ని ప్రధాన సాధనంగా చేసుకొని లక్షల మందికి ఉన్నత విద్యను అందించడం జరుగుతున్నది. నేరుగా తరగతులకు హాజరై విద్యనభ్యసించడం వీలుపడని ఉద్యోగులు, గృహిణులు, రెగ్యులర్ కోర్సులు చేస్తున్న విద్యార్థులు తదితరులకు దూరవిద్య ఒక వరంగా మారింది. భవిష్యత్తులో కూడా దూరవిద్య ప్రాధాన్యం మరింత పెరుగుతుందనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. దేశవ్యాప్తంగా దూరవిద్య విస్తరించడానికి విస్తృతావకాశాలున్నాయి.

తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, చరిత్ర తదితర రంగాల్లో సమగ్ర వికాసం లక్ష్యంగా 1985 డిసెంబర్ 2న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. మనదేశంలోని విశ్వవిద్యాలయాలను, కళాశాలలను మదింపు చేసి గ్రేడ్లను ప్రకటించే నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (NAAC) నుంచి ఏడుగురు సభ్యుల బృందం 2013 మే 15,16,17 తేదీలలో విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. విశ్వవిద్యాలయంలోని విద్యాత్మక కార్యక్రమాలను, పరిపాలనాపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంతృప్తికరమైన నివేదికను నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్‌కు సమర్పించింది. నివేదిక ఆధారంగా ఈ సంస్థ వారు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి 'బి' గ్రేడ్ ను ప్రదానం చేశారు.

2001లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రాన్ని నెలకొల్పి దేశంలోనే తొలిసారిగా జ్యోతిషంలో ఎం.ఎ. కోర్సును ప్రవేశపెట్టింది. ప్రారంభించిన కొంతకాలానికే ఆ కోర్సుకు ప్రాచుర్యం లభించింది. తర్వాత దీనితోపాటు వివిధ అంశాల్లో అవసరాలకు అనుగుణంగా మరిన్ని సర్టిఫికెట్ స్థాయి నుంచి స్నాతకోత్తర స్థాయి వరకు కోర్సులను దూరవిద్యాకేంద్రం ప్రవేశపెట్టింది. ***ప్రస్తుతం వివిధ అధ్యయనాంశాల్లో మొత్తం 16 కోర్సులను ఈ కేంద్రం నిర్వహిస్తున్నది. ఈ కోర్సులకు ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో వారు తమ లేఖ F.No.1-11/2016 (DEB-I)/349 Date: 05.7.2016 ద్వారా 2016-17, 2017-18 విద్యాసంవత్సరాలకు గుర్తింపు ఇవ్వడం జరిగింది.***

ప్రధానంగా తెలుగు విశ్వవిద్యాలయ లక్ష్యాలు ప్రతిబింబించే కోర్సులనే దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్నది. వ్యాపారదృష్టికి తావివ్వకుండా తెలుగు వారి భాష, సాహిత్యం, సంస్కృతులకు ప్రాచుర్యం కల్పించడం, వీటిని ముందుతరాలకు అందించడం ధ్యేయంగా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. తెలుగు, ఆంగ్ల, సంస్కృత భాషా సాహిత్యాలు, సంగీతం, టూరిజం, టెలివిజన్ జర్నలిజం, జ్యోతిషం, సినిమా రచన వంటి విషయాల్లో కోర్సులను నిర్వహిస్తున్నది. దూరవిద్యాకేంద్రంలో కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ కొత్తగా చేరదలచుకునే వారికి విశ్వవిద్యాలయం స్వాగతం పలుకుతున్నది.

ఈ విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రం ద్వారా నిర్వహిస్తున్న వివిధ కోర్సులకు సంబంధించిన సమగ్ర సమాచారం ఈ ప్రాస్పెక్టస్‌లో పొందుపరుస్తున్నాం. 2016-17 విద్యా సంవత్సరం దూరవిద్య కోర్సుల సమాచార సంపుటి మీకు కావాల్సిన సమాచారాన్ని అందించి కోర్సులు పూర్తి చేసేందుకు దోహదపడుతుందని భావిస్తున్నాను.

(ఆచార్య ఎస్వీ సత్యనారాయణ)

# POTTI SREERAMULU TELUGU UNIVERSITY

PUBLIC GARDENS, HYDERABAD – 500 004.

Ph: 040-23234676, Fax: 040-23236045

**PROF. V. SATHI REDDY**

REGISTRAR I/C




## BEST WISHES

Potti Sreeramulu Telugu University, initially known as Telugu University was established through an Act of Andhra Pradesh Legislature on December 2, 1985. ***The Telangana Government adopted this University Vide GO.Ms.No. 28, Higher Education (UE) Dept dt: 11.09.2015.***

The University Grants Commission (UGC), New Delhi has recognized this University as an institution fit to receive central assistance, under Section 12(b) of the UGC Act for all purposes, vide UGC letter No. F.5-17/85 (CPP), Dt. 5.12.1990. This University is also accredited by NAAC (National Assessment and accreditation Council) in the year 2013.

An experts committee constituted by Distance Education Council (DEC), New Delhi, a statutory body under Indira Gandhi National Open University Act 1985, visited the Potti Sreeramulu Telugu University on July 31 and August 1, 2010 and granted recognition for the courses offered by the Centre for Distance Education.

The University is also a member of Association of the Indian Universities and Association of Commonwealth Universities.

I wish all the best to the students who are desirous of joining various courses in the Centre for Distance Education of Potti Sreeramulu Telugu University.

**REGISTRAR**

## విద్యాత్మక ప్రణాళిక – 2016-17

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రవేశ దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేది | : | ఫిబ్రవరి 01, 2017 |
| 2. | రూ. 200/-ల ఆలస్య రుసుంతో దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేది | : | మార్చి 31, 2017 |
| 3. | అనుసంధాన తరగతుల నిర్వహణ | : | (ఎ) 2016-17 విద్యా సంవత్సరంలో వివిధ కోర్సుల్లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు 2017 జూన్ 04 నుండి 13 వరకు<br>(బి) సంగీత విశారద, లలిత సంగీతం, జ్యోతిషం డిప్లమా, జ్యోతిషం సర్టిఫికెట్, పి.జి. డిప్లొమా ఇన్ టి.వి. జర్నలిజం, జ్యోతిర్వాస్తు కోర్సులకు జూన్ 11 నుంచి 15 వరకు<br>(సి) రెండవ సంవత్సరం విద్యార్థులకు 2018 జనవరి 02 నుండి 11 వరకు (సంగీత విశారద జనవరి 07 నుండి 11 వరకు)<br>(డి) లలిత సంగీతం విద్యార్థులకు 2018 జనవరి 02 నుండి 06 వరకు<br>(ఇ) తదుపరి సంవత్సరాల కోర్సులకు ప్రతిసంవత్సరం జనవరిలో అనుసంధాన తరగతులు నిర్వహించడం జరుగుతుంది. |
| 4. | వార్షిక పరీక్ష ఫీజు చెల్లించవలసిన తేదీలు | : | 2017 మే 1 నుంచి 31 వరకు |
| 5. | రూ. 300/-ల ఆలస్య రుసుంతో పరీక్ష ఫీజు చెల్లించవలసిన తేదీలు | : | 2017 జూన్ 01 నుంచి 15 వరకు |
| 6. | అదనపు ఆలస్య రుసుం రూ. 600/-లతో పరీక్ష ఫీజు చెల్లించవలసిన తేదీలు | : | 2017 జూన్ 16 నుండి 30 వరకు |
| 7. | ఎం.సి.జె. అసైన్ మెంట్స్ సమర్పణ (మొదటి/రెండవ) | : | జూన్ 30, 2017/ జూన్ 30, 2018 |
| 8. | సి.సి.ఎం.టి. రెస్పాన్స్ పత్రాల సమర్పణ | : | జూన్ 30, 2017 |
| 9. | ఎం.ఎ. జ్యోతిషం రెండవ సంవత్సరం పేపర్-V ప్రాజెక్టు రిపోర్టు సమర్పణ | : | జులై 31, 2018 |
| 10. | టెలివిజన్ డాక్యుమెంటరీ సి.డి. సమర్పణ | : | జులై 31, 2017 |
| 11. | వార్షిక పరీక్షలు | : | సెప్టెంబరు 2017 |
| 12. | రెండవ, తదుపరి సంవత్సరాల కోర్సు ఫీజు చెల్లించడానికి చివరి తేది | : | ప్రతి సంవత్సరం జనవరి 31 |
| 13. | ఆలస్య రుసుం రూ. 500/-లతో కోర్సు ఫీజు చెల్లించడానికి చివరి తేది | : | ఏప్రిల్ 30 |

* * *

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | పరిచయం | 7 |
| 2. | కోర్సుల వివరాలు | 8 |
| 3. | దరఖాస్తు చేసుకునే విధానం | 17 |
| 4. | రెండవ, తదుపరి సంవత్సరాల కోర్సు ఫీజు చెల్లించడం | 18 |
| 5. | అనుసంధాన తరగతులు (కాంటాక్టు తరగతులు) | 18 |
| 6. | అసైన్ మెంట్స్/ ప్రతిస్పందన పత్రాలు/ డాక్యుమెంటరీ సి.డి./ ప్రాజెక్ట్ రిపోర్టు | 18 |
| 7. | మూల్యాంకనం, ఉత్తీర్ణత శ్రేణుల వివరాలు | 19 |
| 8. | మెరుగుదల పరీక్ష | 19 |
| 9. | పరీక్షాకేంద్రం కేటాయింపు | 20 |
| 10. | పునఃప్రవేశం | 20 |
| 11. | నమోదు చేసుకున్న కోర్సు, సబ్జెక్టుల్లో మార్పు | 20 |
| 12. | ఒకే సమయంలో రెండు కోర్సులలో నమోదు | 21 |
| 13. | కోర్సులో తిరిగి నమోదు చేసుకోవడం | 21 |
| 14. | ద్వితీయ సంవత్సరంలోకి ప్రమోట్ కావడం | 22 |
| 15. | ప్రాంతీయ కేంద్రాలు | 22 |
| 16. | వార్షిక పరీక్షలకు నమోదు, దరఖాస్తు ఫారం సమర్పించే విధానం | 22 |
| 17. | సర్టిఫికెట్లు పొందే విధానం | 26 |
| 18. | వార్షిక పరీక్ష దరఖాస్తు ఫారం | 27 |
| 19. | ప్రవేశ దరఖాస్తు ఫారం | 31 |


★ ★ ★

## 1. పరిచయం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, చరిత్ర, జానపద విజ్ఞానం తదితర రంగాలలో వారి అవసరాలను తీర్చాలనే సమున్నత లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1985 లో తెలుగు విశ్వవిద్యాలయాన్ని స్థాపించింది. దేశంలో ఉన్న ఐదు భాషా విశ్వవిద్యాలయాలలో ఇది ఒకటి. స్థాపించిన అనతి కాలంలోనే ఈ విశ్వవిద్యాలయం తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, పత్రికారచన, లలిత కళలు వంటి అనేక రంగాలలో విశేష కృషి సలిపింది.

హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా శ్రీశైలం, రాజమండ్రి, కూచిపూడి, వరంగల్‌లలో ఈ విశ్వవిద్యాలయానికి ప్రాంతీయ ప్రాంగణాలు ఉన్నాయి. హైదరాబాదులోని ప్రధాన ప్రాంగణంలో భాష, లలితకళలు, పత్రికా రచన, జ్యోతిషం, తులనాత్మక అధ్యయనం, అనువాదం వంటి అధ్యయనాంశాలలో వివిధ స్థాయిల్లో కోర్సులు ఉన్నాయి. అలాగే రాజమండ్రి ప్రాంగణంలో తెలుగు సాహిత్యం, శ్రీశైల ప్రాంగణంలో తెలుగువారి చరిత్ర, వరంగల్ ప్రాంగణంలో జానపద విజ్ఞానం, పేరిణి, ఆంధ్రనాట్యం, కూచిపూడి ప్రాంగణంలో కూచిపూడి నృత్యంవంటి అధ్యయనాంశాలలో వివిధ స్థాయిల్లో కోర్సులు ఉన్నాయి.

బోధన, పరిశోధన, ప్రచురణ, విస్తరణ సేవలు లక్ష్యంగా విశ్వవిద్యాలయం మొత్తం ఆరు పీఠాలు, ఒక కళాశాల, పదహారు శాఖలు, ఐదు కేంద్రాలతో తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. ఇవి కాక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పన్నెండు సంగీత, నృత్య కళాశాలల విద్యాత్మక పర్యవేక్షణ కూడా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది.

పరిశోధన, పి.జి., యు.జి., డిప్లొమా, సర్టిఫికెట్ స్థాయిలలో మొత్తం 59 కోర్సులను రెగ్యులర్ విధానంలో విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది. విశాలమైన ఆడిటోరియం, అత్యాధునిక కాన్ఫరెన్స్ హాల్, అతిథి గృహం, చిత్రవాణి (ఆడియో-విజువల్ స్టూడియో) వంటి సౌకర్యాలతో పాటు కంప్యూటర్ నెట్ వర్కింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉంది.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అందిస్తున్న సంప్రదాయ, విలక్షణమైన కోర్సులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే ఉద్దేశంతో 2001లో విశ్వవిద్యాలయం దూరవిద్యాకేంద్రాన్ని నెలకొల్పింది. దేశంలోనే ప్రప్రథమంగా ఎం.ఎ. స్థాయిలో జ్యోతిషం కోర్సును తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాలలో దూరవిద్యావిధానంలో ప్రవేశపెట్టడం జరిగింది. రాష్ట్రంలోనే తొలిసారిగా ఎం.సి.జె. (మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం) కోర్సును తెలుగు మాధ్యమంలో ప్రవేశపెట్టిన ఘనత కూడా ఈ కేంద్రానికే దక్కుతుంది.

ఎం.ఎ. కమ్యూనికేషన్, జర్నలిజం కోర్సులో చేరే వర్కింగ్ జర్నలిస్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి 25 శాతం ఫీజు రాయితీ కూడా ప్రత్యేకంగా కల్పిస్తుంది. ఈ సదుపాయాన్ని ప్రతి సంవత్సరం 40 మంది జర్నలిస్టుల వరకు కల్పించడమవుతోంది. ఇందుకోసమై విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకామీతో అవగాహన ఒప్పందం (MoU) కుదుర్చుకుంది. ప్రస్తుతం 16 పి.జి., యు.జి., డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులను దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తోంది.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని వివిధ శాఖలు బోధన, పరిశోధన నిర్వహిస్తున్న అంశాలలోనే దూరవిద్యాకేంద్రం కోర్సులను నిర్వహిస్తున్నది. దూరవిద్యాకేంద్రం ద్వారా నిర్వహిస్తున్న కోర్సులకు న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలోని దూరవిద్యామండలి లేఖ నం. F.No. DEC/PSTU/HYD/AP/2010/5344, dated 4.5.2011 ద్వారా గుర్తింపునిచ్చింది.

## 2. కోర్సుల వివరాలు

### 2.1. కాలవ్యవధి, మాధ్యమం, ఫీజులు (ఒక్కో సంవత్సరానికి)

| క్రమ సంఖ్య | కోర్సు పేరు | కాలవ్యవధి | మాధ్యమం | కోర్సు ఫీజు రూ.లలో |
|---|---|---|---|---|
| | **పి.జి. కోర్సులు** | | | |
| 1. | ఎం.ఎ. జ్యోతిషం | రెండు సంవత్సరాలు | తెమీ/ఇంమీ | 3600/- |
| 2. | ఎం.ఎ. తెలుగు | రెండు సంవత్సరాలు | - | 3600/- |
| 3. | ఎం.ఎ. సంస్కృతం | రెండు సంవత్సరాలు | తెమీ/ఇంమీ | 3600/- |
| 4. | ఎం.ఎ. ఇ.ఎల్.టి. | రెండు సంవత్సరాలు | - | 4200/- |
| 5. | ఎం.ఎ.టూరిజం | రెండు సంవత్సరాలు | తెమీ/ఇంమీ | 4200/- |
| 6. | ఎం.ఎ. కమ్యూనికేషన్, జర్నలిజం | రెండు సంవత్సరాలు | తెమీ | 5200/- |
| | **డిగ్రీ కోర్సులు** | | | |
| 7. | బి.ఎ.కర్ణాటక సంగీతం | నాలుగు సంవత్సరాలు | తెమీ/ఇంమీ | 3400/- |
| 8. | బి.ఎ. స్పెషల్ తెలుగు | మూడు సంవత్సరాలు | - | 2400/- |
| | **పి.జి. డిప్లొమా కోర్సులు** | | | |
| 9. | టెలివిజన్ జర్నలిజం | ఒక సంవత్సరం | తెమీ/ఇంమీ | 4800/- |
| 10. | జ్యోతిర్వాస్తు | ఒక సంవత్సరం | తెమీ/ఇంమీ | 3600/- |
| | **డిప్లొమా కోర్సులు** | | | |
| 11. | లలిత సంగీతం | రెండు సంవత్సరాలు | తెమీ/ఇంమీ | 3000/- |
| 12. | సినిమా రచన | ఒక సంవత్సరం | తెమీ/ఇంమీ | 6000/- |
| 13. | జ్యోతిషం | ఒక సంవత్సరం | తెమీ/ఇంమీ | 2400/- |
| | **సర్టిఫికెట్ కోర్సులు** | | | |
| 14. | జ్యోతిషం | ఒక సంవత్సరం | తెమీ/ఇంమీ | 1400/- |
| 15. | సంగీత విశారద | ఆరు సంవత్సరాలు | తెమీ/ఇంమీ | 1400/- |
| 16. | ఆధునిక తెలుగు | ఒక సంవత్సరం | - | 900/- |

**గమనిక :**

1. పైన తెలిపిన కోర్సు ఫీజు ఒక్క సంవత్సరానికి మాత్రమే. ఒక్కటి కంటే ఎక్కువ సంవత్సరాల కాలపరిమితి గల కోర్సులకు రెండవ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం అంతే మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.
2. పి.జి. కోర్సుల్లో ప్రవేశం పొందే ఇతర విశ్వవిద్యాలయాల పరిధిలోని విద్యార్థులు కోర్సు ఫీజుతో పాటు **అదనంగా మైగ్రేషన్ ఫీజు రూ. 200/-లు చెల్లించవలసి ఉంటుంది.** అంతేగాక మైగ్రేషన్ సర్టిఫికెట్ కూడా జతచేయవలసి ఉంటుంది.
3. విశ్వవిద్యాలయం ఉద్యోగుల సంక్షేమ నిధి కోసం ప్రతీసంవత్సరం తమ కోర్సు ఫీజుతో పాటు అదనంగా రూ.100/-, డి.డి. రూపంలో చెల్లించాలి.
4. ఎం.ఎ. జ్యోతిషం, ఎం.ఎ. సంస్కృతం, ఎం.ఎ. టూరిజం కోర్సులకు మాత్రమే కోర్సు మెటీరియల్ తెలుగు, ఇంగ్లీషుల్లో లభ్యమౌతుంది.
5. ఎం.ఎ. జ్యోతిషం కోర్సుకు మాత్రం అనుసంధాన తరగతులు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో ఉంటాయి.

**కోర్సు నిర్వహణ**

దూరవిద్యాకేంద్రం నిర్వహించే కోర్సులలో తగినంతమంది విద్యార్థులు ప్రవేశం పొందినప్పుడు మాత్రమే కోర్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ విషయంలో విశ్వవిద్యాలయం పూర్తి హక్కును కలిగి ఉంటుంది. కోర్సులు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన న్యాయపరమైన లావాదేవీలు ఏమైనా ఉన్నట్లయితే అవి హైదరాబాద్ పరిధిలోనే పరిష్కరించుకోవలసి ఉంటుంది.

## 2.2. అర్హతలు

- **ఎం.ఎ. జ్యోతిషం :** జ్యోతిషంలో మౌలిక అవగాహన, ఆసక్తితోపాటు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ కోర్సు చేసి ఉండాలి.
- **ఎం.ఎ.తెలుగు:** ఏ అంశంలోనైనా డిగ్రీ కలిగి తెలుగు ద్వితీయభాషగాగానీ/తృతీయ భాషగాగానీ, ఆప్షనల్ గా గానీ అధ్యయనం చేసి ఉండాలి లేదా ఓరియంటల్ లెర్నింగ్ లో తత్సమానమైన డిగ్రీ ఉండాలి లేదా ఏదైనా డిగ్రీ కలిగి 10వ తరగతి వరకు తెలుగు మాధ్యమంలో చదివి, 10వ తరగతి తెలుగులో 60 శాతం మార్కులతో పాసై ఉండాలి. పై అర్హతలు లేని వారికి అర్హత పరీక్ష నిర్వహించి ప్రవేశం కల్పించడం జరుగుతుంది.
- **ఎం.ఎ. సంస్కృతం:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ కోర్సులో సంస్కృతం లేదా ఆధునిక భాషను ద్వితీయ భాషగా అధ్యయనం చేసి ఉండాలి లేదా తత్సమానమైన ఓరియంటల్ డిగ్రీ కోర్సు కలిగి ఉండాలి. పై అర్హతలు లేని వారికి అర్హత పరీక్ష నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుంది.
- **ఎం.ఎ. కమ్యూనికేషన్, జర్నలిజం:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ చేసి ఉండాలి.
- **ఎం.ఎ. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (ఇ.ఎల్.టి.) :** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ చేసి ఉండాలి. ఇంగ్లీష్ ఒక పేపరుగా అధ్యయనం చేసి ఉండాలి.
- **ఎం.ఎ. టూరిజం మేనేజ్ మెంట్ :** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ చేసి ఉండాలి.
- **బి.ఎ. సంగీతం :** ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై సంగీతంలో ఆసక్తి కలిగి ఉండాలి.
- **బి.ఎ. స్పెషల్ తెలుగు :** ఇంటర్మీడియెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- **పి.జి. డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం :** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ చేసి ఉండాలి.
- **పి.జి. డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు :** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ చేసి ఉండాలి.
- **డిప్లొమా ఇన్ జ్యోతిషం :** ఇంటర్మీడియెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- **డిప్లొమా ఇన్ లైట్ మ్యూజిక్ (లలిత సంగీతం) :** చదవటం, రాయడం వచ్చి ఉండాలి. లలిత సంగీతం పట్ల ఆసక్తి కలిగి ఉండాలి.
- **డిప్లొమా ఇన్ ఫిల్మ్ రైటింగ్ :** ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులై ఉండాలి.
- **సర్టిఫికెట్ కోర్సు ఇన్ జ్యోతిషం :** ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులై ఉండాలి.
- **సంగీత విశారద :** ఈ కోర్సు మొదటి సంవత్సరంలో చేరే నాటికి అభ్యర్థి వయస్సు 12 సంవత్సరాలు నిండి ఉండాలి.
- **సర్టిఫికెట్ కోర్సు ఇన్ మోడరన్ తెలుగు :** ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఈ కోర్సు తెలుగు రాని వారి కోసం ముఖ్యంగా తెలుగు భాషేతరుల ఉపయోగం కోసం ఉద్దేశించింది.
  **ప్రాథమిక స్థాయి నుంచి పి.**జి వరకు ఇంగ్లీష్ మీడియంలో చదివిన వారు కూడా ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులు

**గమనిక:** డిగ్రీ ప్రవేశార్హతగా గల పి.జి. కోర్సులకు ఇప్పటికే పి.జి. కలిగి ఉన్నవారు కూడా అర్హులే.

★ ★ ★

## 2.3. పేపర్ల వివరాలు

### 2.3.1. ఎం.ఏ. జ్యోతిషం

**మొదటి సంవత్సరం : (మార్కులు : 500)**

పేపర్–1: జ్యోతిషం చరిత్ర, ఖగోళ ప్రాథమిక విషయాలు
పేపర్–2: జ్యోతిష శాస్త్ర ప్రాథమికాంశాలు
పేపర్–3: ఫలనిరూపణ
పేపర్–4: వాస్తు శాస్త్రం
పేపర్–5: వైద్య జ్యోతిషం –జాతక చంద్రిక

**రెండవ సంవత్సరం (మార్కులు : 500)**

పేపర్–6: ముహూర్తం, ప్రశ్న, గోచారం
పేపర్–7: తాజకం/ పాశ్చాత్య పద్ధతులు
పేపర్–8: అష్టకవర్గు–షడ్బలాలు
పేపర్–9: సంహితలు
పేపర్–10 : అధ్యయన పత్రం, వైవా

### 2.3.2. ఎం.ఏ. తెలుగు

**మొదటి సంవత్సరం : (మార్కులు : 500)**

పేపర్–1: ప్రాచీన కావ్యాలు
పేపర్–2: వ్యాకరణాలు
పేపర్–3: ఛందోరస స్వరూపాలు
పేపర్–4: సాహిత్య చరిత్ర
పేపర్–5: సంస్కృతం

**రెండవ సంవత్సరం (మార్కులు : 500)**

పేపర్–6: ఆధునిక కవిత్వం
పేపర్–7: సాహిత్య విమర్శ
పేపర్–8: భాషాచరిత్ర–భాషాశాస్త్రం
పేపర్–9: రూపక సాహిత్యం
పేపర్–10: వచన వాఙ్మయం

### 2.3.3. ఎం.ఏ. సంస్కృతం

**మొదటి సంవత్సరం : (మార్కులు :400)**

పేపర్–1: పద్య, గద్య కావ్యాలు
పేపర్–2: సంస్కృత నాటకం
పేపర్–3: వ్యాకరణం – ఛందస్సు
పేపర్–4: లౌకిక సంస్కృత సాహిత్య చరిత్ర

**రెండవ సంవత్సరం (మార్కులు :400)**

పేపర్–5: అలంకార శాస్త్రం

పేపర్–6: దార్శనిక ప్రకరణ గ్రంథాలు

పేపర్–7: వైదిక పాఠ్యాంశాలు

పేపర్–8: అనువాదం, నిబంధము, పత్రాదిలేఖనము

## 2.3.4. ఎం.ఎ. కమ్యూనికేషన్, జర్నలిజం

**మొదటి సంవత్సరం : (మార్కులు : 600)**

పేపర్–1: కమ్యూనికేషన్ సిద్ధాంత పరిచయం, పత్రికల చరిత్ర

పేపర్–2: ఎడిటింగ్, మీడియా చట్టాలు

పేపర్–3: రిపోర్టింగ్, ఫీచర్, సంపాదకీయ రచన

పేపర్–4: తెలుగు భాషా నిర్మాణం, శైలి

పేపర్–5: రేడియో, టెలివిజన్, సినిమా

పేపర్–6: అసైన్ మెంట్స్

**రెండవ సంవత్సరం (మార్కులు : 600)**

పేపర్–7: అడ్వర్టయిజింగ్ : సిద్ధాంతం, ఆచరణ

పేపర్–8: ప్రజాసంబంధాలు

పేపర్–9: కమ్యూనికేషన్ పరిశోధన

పేపర్–10: అభివృద్ధి కమ్యూనికేషన్

పేపర్–11 : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ– కమ్యూనికేషన్ టెక్నాలజీ: కొత్తతరం మీడియా

పేపర్–12 : అసైన్ మెంట్స్

## 2.3.5. M.A. ELT (English Language Teaching)

**First Year : (Marks : 400)**

Paper–1: Phonetics

Paper–2: Applied Linguistics

Paper–3: Introduction to English Literature

Paper–4: Introduction to English Language Teaching

**Second Year : (Marks : 400)**

Paper–5: English Literature and thought

Paper–6: Literary criticism and theory

Paper–7: English language teaching: Approaches & Methods

Paper–8: English Language teaching: Material production & testing

## 2.3.6. ఎం.ఎ. టూరిజం మేనేజ్‌మెంట్

**మొదటి సంవత్సరం : (మార్కులు : 400)**

పేపర్–1: పర్యాటక సిద్ధాంతాలు–ఆచరణ

పేపర్–2: భారతీయ సంస్కృతి–వారసత్వం

పేపర్–3: పర్యాటక భూగోళం

పేపర్–4: పర్యాటక ఉత్పత్తులు

**రెండవ సంవత్సరం (మార్కులు : 400)**

పేపర్–5: పర్యాటక చట్టాలు – నిబంధనలు

పేపర్–6: టూరిస్టు గైడ్లు – పర్యాటక సేవలు

పేపర్–7: పర్యాటక విధానం – ప్రణాళిక

పేపర్–8: ప్రయాణ సంస్థల యాజమాన్యం & వినియోగదారుని ప్రవర్తన

## 2.3.7. బి.ఎ. సంగీతం

**మొదటి సంవత్సరం : (మార్కులు : 550)**

పార్ట్–I: పేపర్–1: ఇంగ్లీష్

పేపర్–2: తెలుగు/సంస్కృతం/హిందీ

పేపర్–3: భారతీయ సంస్కృతి–వారసత్వం

పార్ట్–II:పేపర్–1: సంగీత పరిచయం (థియరీ)

పేపర్–2: కల్పన సంగీతం (ప్రాయోగికం)

పేపర్–3: కల్పన సంగీతం స్వరకల్పన (ప్రాయోగికం)

**రెండవ సంవత్సరం (మార్కులు : 550)**

పార్ట్–I: పేపర్–1: ఇంగ్లీష్

పేపర్–2: తెలుగు/సంస్కృతం/హిందీ

పేపర్–3: పర్యావరణ శాస్త్రం

పార్ట్–II:పేపర్–4: సంగీతం–వివిధ అంశాలు (థియరీ)

పేపర్–5: కల్పన సంగీతం –1: ఆలాపన, స్వరకల్పన (ప్రాయోగికం)

పేపర్–6: కల్పన సంగీతం –2: ఆలాపన, స్వరకల్పన (ప్రాయోగికం)

**మూడవ  సంవత్సరం (మార్కులు : 600)**

పేపర్–7: వాగ్గేయకారుల రచనలు, లక్షణ గ్రంథాలు (థియరీ)

పేపర్–8: మనోధర్మ సంగీతం (థియరీ)

పేపర్–9: కృతులు–రాగాలాపన–స్వరకల్పన (ప్రాక్టికల్)

పేపర్–10: వివిధ సంగీత రచనలు (ప్రాక్టికల్)

పేపర్–11: సంగీత ఆలాపనలు – వివిధ వాగ్గేయకార రచనలు (ప్రాక్టికల్)

పేపర్–12: సంగీత కచేరి – సిద్ధాంత వ్యాసం (ప్రాక్టికల్)

**నాల్గవ  సంవత్సరం (మార్కులు : 600)**

పేపర్–13: రాగలక్షణాలు, రచనా లక్షణాలు, వాగ్గేయకారులు–జీవిత చరిత్రలు (థియరీ)

పేపర్–14: కర్ణాటక–హిందుస్థానీ సంగీతం తులనాత్మక అధ్యయనం, సమకాలీన సంగీతం, సంగీత ఛందస్సు (థియరీ)

పేపర్–15: సమగ్ర రాగాలాపన, నెరవు, స్వరకల్పన –1 (ప్రాయోగికం)

పేపర్–16: సమగ్ర రాగాలాపన, నెరవు, స్వరకల్పన –2 (ప్రాయోగికం)

పేపర్–17: రాగం–తానం–పల్లవి–నెరవల్–స్వరకల్పన (ప్రాయోగికం)

పేపర్–18: సంగీత కచేరి – (ప్రాయోగికం)

## 2.3.8. బి.ఎ. స్పెషల్ తెలుగు

**మొదటి సంవత్సరం : (మార్కులు : 550)**

పార్ట్–I: పేపర్–1: ఇంగ్లీష్

పేపర్–2: తెలుగు/సంస్కృతం/హిందీ

పేపర్–3: భారతీయ సంస్కృతి–వారసత్వం

పార్ట్–II:పేపర్–1: తెలుగు భాషా వికాసం – చారిత్రక విశ్లేషణ

పేపర్–2: తెలుగు సాహిత్య వికాసం (ప్రాచీన యుగం నుండి మధ్యయుగ ఆరంభదశ వరకు)

పేపర్–3: ఆంధ్రుల చరిత్ర – సంస్కృతి

**రెండవ సంవత్సరం (మార్కులు : 550)**

పార్ట్–I: పేపర్–1: ఇంగ్లీష్

పేపర్–2: తెలుగు/సంస్కృతం/హిందీ

పేపర్–3: పర్యావరణ శాస్త్రం

పార్ట్–II:పేపర్–4: తెలుగు భాషా వికాసం – వర్ణనాత్మక విశ్లేషణ

పేపర్–5: తెలుగు సాహిత్య వికాసం (విజయనగర యుగం నుండి ఆధునిక యుగ ప్రారంభం వరకు)

పేపర్–6: భారతదేశ చరిత్ర – సంస్కృతి

**మూడవ సంవత్సరం (మార్కులు : 600)**

పేపర్–7: సంప్రదాయిక తెలుగు విజ్ఞానం

పేపర్–8: ఆధునిక కవిత్వం – కావ్యసిద్ధాంతాలు

పేపర్–9: ప్రపంచ చరిత్ర – సంస్కృతి

పేపర్–10: నవల, నాటక వికాసం

పేపర్–11: ఆధునిక తెలుగు భాష

పేపర్–12: సంస్కృతం

**మినహాయింపు:** బి.ఎ.కర్ణాటక సంగీతం/బి.ఎ.స్పెషల్ తెలుగు కోర్సుల్లో ప్రవేశం పొందే విద్యార్థులు అంతకుముందే బి.ఎ./బి.కాం/బి.ఎస్సీ పాసై ఉన్నట్లయితే వారు పార్ట్–I లోని పేపర్లు మరలా చదవవలసిన అవసరం లేదు. వార్షిక పరీక్షల్లో వీరికి పార్ట్–I పేపర్ల నుంచి మినహాయింపు ఉంటుంది.

## 2.3.9. పి.జి. డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం (మార్కులు : 500)

పేపర్–1: టెలివిజన్ చరిత్ర

పేపర్–2: టెలివిజన్ రిపోర్టింగ్

పేపర్–3: టెలివిజన్ స్క్రిప్ట్ రచన

పేపర్–4: టెలివిజన్ ప్రొడక్షన్

పేపర్–5: ప్రాజెక్ట్ (8 నిముషాల నిడివికల డాక్యుమెంటరీ న్యూస్ ఫీచర్)

## 2.3.10. పి.జి. డిప్లొమా ఇన్ జ్యోతిర్వాస్తు (మార్కులు : 400)

పేపర్–1: వాస్తుశాస్త్రం — ఆధునిక నిర్మాణ శిల్పం (ఆర్కిటెక్చర్)

పేపర్–2: ఆధునిక వాస్తు కళ (వాస్తు బేసిక్ ఆర్కిటెక్చర్ అండ్ ఇంజనీరింగ్)

పేపర్–3: జ్యోతిషశాస్త్రం–ప్రాథమిక అంశాలు

పేపర్–4: దేవాలయ వాస్తు – శిల్పరీతులు

## 2.3.11. డిప్లొమా ఇన్ జ్యోతిషం (మార్కులు : 300)

పేపర్–1: ఖగోళ విజ్ఞానం, ప్రాచ్య, పాశ్చాత్య పద్ధతులు

పేపర్–2: ముహూర్త విజ్ఞానం, శాంతిప్రక్రియలు

పేపర్–3: వాస్తు–ప్రశ్న–వైద్యజ్యోతిషం

## 2.3.12. డిప్లొమా ఇన్ లైట్ మ్యూజిక్ (లలిత సంగీతం)

**మొదటి సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–1: సిద్ధాంతం (థియరీ)

పేపర్–2: ప్రాయోగికం (ప్రాక్టికల్)

**రెండవ సంవత్సరం (మార్కులు : 300)**

పేపర్–1: సిద్ధాంతం (థియరీ)

పేపర్–2: ప్రాయోగికం (ప్రాక్టికల్)

పేపర్–3: ప్రాయోగికం (వాద్యపరికరాలతో)

## 2.3.13. డిప్లొమా ఇన్ ఫిల్మ్ రైటింగ్ (మార్కులు : 300)

పేపర్–1: ఫిల్మ్ స్క్రిప్ట్ రైటింగ్ – ఫండమెంటల్స్

పేపర్–2: రైటర్– స్క్రీన్ ప్లే

పేపర్–3: ఫిల్మ్ స్క్రిప్ట్ రైటింగ్ – ప్రాక్టికల్స్

## 2.3.14. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ జ్యోతిషం (మార్కులు : 200)

పేపర్–1: జ్యోతిషశాస్త్రం–ప్రాథమిక అంశాలు – స్వరూప స్వభావాలు

పేపర్–2: జ్యోతిషశాస్త్రం – ఫలనిర్ణయ విధానాలు

## 2.3.15. సంగీత విశారద

**మొదటి సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–1: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–2: లక్ష్యం (ప్రాయోగికం)

**రెండవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–3: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–4: లక్ష్యం (ప్రాయోగికం)

**మూడవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–5: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–6: లక్ష్యం (ప్రాయోగికం)

**నాల్గవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–7: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–8: లక్ష్యం (ప్రాయోగికం)

**ఐదవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–9: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–10: లక్ష్యం (ప్రాయోగికం)

**ఆరవ సంవత్సరం (మార్కులు : 200)**

పేపర్–11: లక్షణం (సిద్ధాంతం)

పేపర్–12: లక్ష్యం (ప్రాయోగికం)

## 2.3.16. సర్టిఫికెట్ కోర్స్ ఇన్ మోడరన్ తెలుగు(CCMT) (మార్కులు : 200)

పేపర్–1: భాషాభ్యసనం –1

పేపర్–2: భాషాభ్యసనం –2

పేపర్–3: మౌఖిక పరీక్ష

★ ★ ★

***పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సమర్పించే ప్రవేశ దరఖాస్తు ఫారాలను, వార్షిక పరీక్ష దరఖాస్తు ఫారాలను ఇంటివద్దనే నింపి నిర్దేశించిన ఫీజును డి.డి.రూపంలో తీసి అవసరమైన సర్టిఫికెట్స్ జతచేసి దూరవిద్యాకేంద్రంలో ఆఫీస్ పనివేళల్లో సాయంత్రం 4.00 గంటల లోపు నేరుగా సమర్పించవలసి ఉంటుంది.***

***వార్షిక పరీక్ష దరఖాస్తు ఫారాన్ని భవిష్యత్తు అవసరాలకోసం రెండు మూడు కాపీలు జిరాక్స్ తీయించి భద్రపరచుకోండి***

## 3. దరఖాస్తు చేసుకునే విధానం

### 3.1. దరఖాస్తు పత్రం – ప్రాస్పెక్టస్ పొందడం

రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరున హైదరాబాదులో చెల్లుబాటు అయ్యే విధంగా ఏదైనా జాతీయ బ్యాంకులో రూ. 300 /-లు డి.డి. తీసి ఆ డి.డి.ని **డైరెక్టర్, దూరవిద్యాకేంద్రం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్-4** వారికి సమర్పించి, దరఖాస్తు పత్రాన్ని ప్రాస్పెక్టస్ తో పాటు పొందవచ్చు. నగదు, చెక్కులు, పోస్టల్ ఆర్డర్, మనియార్డరు తీసుకోబడవు. దరఖాస్తు పత్రాన్ని, ప్రాస్పెక్టస్ ను పోస్టు ద్వారా పొందగోరేవారు డిమాండ్ డ్రాఫ్టు రూ. 300/-లకు తీసుకొని, డి.డి.తో పాటు 60 రూపాయల పోస్టల్ స్టాంపులు అతికించిన స్వంత చిరునామా గల( 30''X22''సెం.మీ) కవరుతోపాటు, అభ్యర్థులు తాము ఏ కోర్సులో ప్రవేశం పొందదలచుకున్నారో తెలియజేస్తూ అభ్యర్థన లేఖ పంపాలి. అభ్యర్థులు తమ పేరు, చిరునామా, ఫోన్ నెంబరు, కోర్సు పేరును డ్రాఫ్టు వెనుక వైపు స్పష్టంగా రాయాలి. దరఖాస్తు పత్రం, ప్రాస్పెక్టస్‌ను విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.teluguuniversity.ac.in నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఇలా డౌన్ లోడ్ చేసుకున్నవారు రూ. 300/-లు, డి.డి.తో పాటు నిర్దేశించిన కోర్సు ఫీజును డి.డి. రూపంలో ప్రవేశ దరఖాస్తు ఫారానికి జతచేయాలి.

### 3.2. దరఖాస్తు పత్రంతో జతపరచవలసినవి

3.2.1. ప్రవేశార్హత గల అభ్యర్థులు **"రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్"** పేరున ఆయా కోర్సులకు నిర్దేశించిన ఫీజును డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో ఏదైనా జాతీయ బ్యాంకులో తీసుకుని దాన్ని దరఖాస్తు పత్రంతో పాటు సమర్పించాలి. కోర్సు ఫీజుకి సంబంధించి డి.డి. సమర్పించని ఎడల దరఖాస్తు నమోదు చేసుకోవడం జరుగదు.

3.2.2. నిర్దేశించిన చోట ఇటీవల తీయించుకున్న పాస్ పోర్టు సైజు ఫోటోలను అతికించాలి.

3.2.3. ఆ కోర్సుకు నిర్దేశించిన అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్ (మార్కుల జాబితా, ప్రొవిజినల్ డిగ్రీ సర్టిఫికెట్, మైగ్రేషన్ సర్టిఫికెట్, ఎస్.ఎస్.సి., సర్టిఫికెట్) ఒరిజినల్ ప్రతులను, ఒక సెట్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుతోపాటు సమర్పించాలి.

3.2.4. పోస్టు ద్వారా దరఖాస్తు పంపేవారు వెరిఫికేషన్ తర్వాత ఒరిజినల్ సర్టిఫికెట్లను రిజిస్టర్ పోస్టులో తిరిగి పొందడానికి స్వంత చిరునామాతో A4 సైజు క్లాత్ కవర్ పై రూ. 60 /-లు విలువ కలిగిన పోస్టల్ స్టాంపులు అతికించి, దరఖాస్తు పత్రానికి జతచేసి సమర్పించాలి.

3.2.5. సంగీత విశారద కోర్సుకు దరఖాస్తు చేసే అభ్యర్థులు వయస్సు ధ్రువపత్రం నకలు ప్రతిని సమర్పించాలి.

3.2.6. దరఖాస్తు పత్రం నేరుగా సమర్పించే అభ్యర్థులు దూరవిద్యాకేంద్రంలో ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకొని వాటిని వెంటనే తీసుకోవచ్చు.

3.2.7. ఏదైనా కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులు తమ ప్రవేశాన్ని రద్దు చేసుకున్న పక్షంలో వీరు చెల్లించిన ఫీజు వాపసు చేయడం జరగదు.

**3.3. పూర్తిచేసిన దరఖాస్తుపత్రం సమర్పించడం**

అన్ని విధాలా పూర్తి చేసిన దరఖాస్తు పత్రాన్ని (అవసరమైన ధ్రువపత్రాలు, కోర్సు ఫీజు డి.డి.ని జతపరచి) **రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్ – 500 004, తెలంగాణ** అనే చిరునామాకు నిర్దేశించిన గడువు తేది:31.12.2016 లోగా వ్యక్తిగతంగా గానీ, రిజిస్టర్డ్ పోస్టు ద్వారా గానీ సమర్పించాలి.

**4. రెండవ, తదుపరి సంవత్సరాల కోర్సు ఫీజు చెల్లించడం**

వార్షిక పరీక్షలు అయిన వెంటనే, పరీక్షా ఫలితాలతో సంబంధం లేకుండా తదుపరి సంవత్సరం కోర్సు ఫీజును చెల్లించాలి. కోర్సు ఫీజు చెల్లించిన వారందరూ పాఠ్యసామగ్రి పొందడానికి అర్హులు. ఏ విధమైన ఆలస్య రుసుం లేకుండా 2017 జనవరి 31వ తేదీ వరకు కోర్సు ఫీజు చెల్లించవచ్చు. రూ. 500 /-ల ఆలస్య రుసుంతో 2017 ఏప్రిల్ 30 వరకు కోర్సు ఫీజు చెల్లించవచ్చు.

**5. అనుసంధాన తరగతులు (కాంటాక్టు క్లాసులు)**

2016-17 విద్యా సంవత్సరంలో వివిధ కోర్సుల్లో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు 2017 జూన్ 04 నుంచి 1 3వ తేదీ వరకు, ద్వితీయ సంవత్సరం, ఆ పై సంవత్సరాల విద్యార్థులకు 201 8 జనవరి 02 నుంచి 11వ తేదీ వరకు అనుసంధాన తరగతులు హైదరాబాదులో జరుగుతాయి. ప్రాయోగిక నైపుణ్యాలు పెంచడం, అభ్యాసన విధాన పురోగతిని అంచనా వేయడం, ప్రాజెక్టు రిపోర్టుల తయారీ, అసైన్మెంట్లు రాసే విధానం తెలియజేయడం వంటి బహుళ ప్రయోజనాలు చేకూర్చే ఈ అనుసంధాన తరగతులు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయి.

అనుసంధాన తరగతుల నిర్వహణకు సంబంధించిన సమాచారం వార్తాపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియజేయడం జరుగుతుంది. విశ్వవిద్యాలయం వెబ్ సైట్లో కూడా వివరాలు అందుబాటులో ఉంటాయి. వ్యక్తిగతంగా విద్యార్థులకు అనుసంధాన తరగతులకు సంబంధించిన సమాచారం పంపడం జరగదు.

**6. అసైన్‌మెంట్స్/ ప్రతిస్పందన పత్రాలు / డాక్యుమెంటరీ సి.డి. / ప్రాజెక్టు రిపోర్టు**

(1) ఎం.ఎ. కమ్యూనికేషన్, జర్నలిజం రెండు సంవత్సరాల కోర్సు విద్యార్థులు వారి కోర్సులో భాగంగా వంద మార్కుల కోసం అసైన్‌మెంట్స్ సమర్పించాలి. మొదటి/రెండవ సంవత్సరం జూన్ 30, 2017/ జూన్ 30, 2018 లోగా వీటిని దూరవిద్యాకేంద్రంలో సమర్పించాలి.

(2) సి.సి.ఎం.టి. విద్యార్థులు వార్షిక పరీక్షార్హత కోసం జూన్ 30, 2017లోగా ప్రతిస్పందన పత్రాలు (రెస్పాన్స్ షీట్స్) సమర్పించాలి.

(3) పి.జి. డిప్లొమా ఇన్ టెలివిజన్ జర్నలిజం విద్యార్థులు తమ డాక్యుమెంటరీ సి.డి.ని జులై 31, 2017 లోగా సమర్పించాలి.

(4) ఎం.ఎ. జ్యోతిషం రెండవ సంవత్సరం విద్యార్థులు తమ ప్రాజెక్టు రిపోర్టును జులై 31, 2018 లోగా దూరవిద్యాకేంద్రానికి అందేవిధంగా పంపాలి. ప్రాజెక్టు రిపోర్టు 50 మార్కులకు, మౌఖిక పరీక్ష 50 మార్కులకు ఉంటుంది. మౌఖిక పరీక్ష మాత్రం వార్షిక పరీక్షల చివరి తేదీన ఉంటుంది.

(5) పైన తెలియజేసిన తేదీలలోపు సంబంధిత అసైన్‌మెంట్స్ /ప్రతిస్పందన పత్రాలు /డాక్యుమెంటరీ సి.డి./ప్రాజెక్టు రిపోర్టు పంపని అభ్యర్థులకు హాల్ టికెట్లు పంపడంగానీ, పరీక్షలకు అనుమతించడం గానీ జరగదు.

## 7. మూల్యాంకనం, ఉత్తీర్ణత శ్రేణుల వివరాలు

కోర్సు పూర్తయిన తదుపరి సాధించిన మొత్తం మార్కుల ఆధారంగా ఈ కింది విధంగా శ్రేణులు ఇవ్వడం జరుగుతుంది. శ్రేణులు ఇచ్చేటప్పుడు బ్యాక్ లాగ్ ద్వారాగానీ, మెరుగుదల ద్వారాగానీ పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన విద్యార్థుల మార్కులు శ్రేణులకు పరిగణించబడవు.

**పి.జి. కోర్సులు**

1. సామాన్యశ్రేణి – 40 నుండి 50 శాతం లోపు
2. ద్వితీయశ్రేణి – 50 నుండి 60 శాతం లోపు
3. ప్రథమశ్రేణి – 60 నుండి 70 శాతం లోపు
4. డిస్టింక్షన్ – 70 శాతం ఆ పైన

**డిగ్రీ, డిప్లమా, సర్టిఫికెట్ కోర్సులు**

1. సామాన్య శ్రేణి – 35 నుండి 50 శాతం లోపు
2. ద్వితీయ శ్రేణి – 50 నుండి 60 శాతం లోపు
3. ప్రథమ శ్రేణి – 60 నుండి 70 శాతం లోపు
4. డిస్టింక్షన్ – 70 శాతం ఆ పైన

## 8. మెరుగుదల పరీక్షలు

### అ) పేపరువారీ మెరుగుదల

- ఒక్క పేపరులో లేదా మొత్తం పేపర్లలో పేపరు వారీ మెరుగుదలకు అనుమతించడం జరుగుతుంది. అయితే వీరు మొదటి అటెంప్ట్ లోనే తమబ్యాచ్లో తమతో పాటు చేరిన విద్యార్థులకు విశ్వవిద్యాలయం పరీక్షలు నిర్వహించినప్పుడు పరీక్ష రాసి పాసై ఉండాలి.
- ప్రథమ సంవత్సరానికి ఒకసారి, ద్వితీయ సంవత్సరానికి ఒకసారి వెంటనే వచ్చే వార్షిక పరీక్షల్లో మాత్రమే పేపరువారీ మెరుగుదలకు అనుమతించడం జరుగుతుంది.
- ప్రథమ సంవత్సరంలో గాని ద్వితీయ సంవత్సరంలో గాని మెరుగుదల పరీక్షలు రాయాలనుకునే అభ్యర్థులు తరువాత వెంటనే వచ్చే పరీక్షల్లో తరువాతి బ్యాచ్ విద్యార్థులకు విశ్వవిద్యాలయం పరీక్షలు నిర్వహించినపుడు మెరుగుదల కోసం పరీక్ష రాయవలసి ఉంటుంది. **విద్యార్థి ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో మొదటి అటెంప్ట్ లోనే ఒకటి లేదా రెండు మూడు పేపర్లలో మాత్రమే పాసైనప్పటికీ తరువాత వెంటనే వచ్చే పరీక్షల్లో బ్యాక్ లాగ్ (ఫెయిల్ అయిన పేపర్లు) పేపర్లతోపాటు పేపరువారీ మెరుగుదల రాసుకోవచ్చు. బ్యాక్ లాగ్ పేపర్లు పాసైన తరువాత ఆ పాసైన బ్యాక్ లాగ్ పేపర్లకు మెరుగుదల రాసుకోవడం వీలుపడదు. బ్యాక్ లాగ్ పేపర్లకు, మెరుగుదల రాసే పేపర్లకు వేర్వేరుగా దరఖాస్తు ఫారాలు సమర్పించాలి.**
- పేపరువారీ మెరుగుదలకు హాజరయ్యే అభ్యర్థులు రెండు పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన పరీక్షను డివిజన్ అవార్డు కోసం ఎంచుకునే అవకాశం ఉంటుంది.

**నోటు :** ***బ్యాక్ లాగ్ అనగా పరీక్షలకు నమోదు చేసుకొని ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ పేపర్లలో పరీక్షకు హాజరు కాకపోవడం, లేదా ఫెయిల్ కావడం, లేదా తమ బ్యాచ్ విద్యార్థులతో పాటు పరీక్షలకు నమోదు చేసుకోకపోవడం.***

**ఆ) సమిష్టి మెరుగుదల :**

ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో పేపరువారీ మెరుగుదలకు అన్ని అవకాశాలు పూర్తయిన అభ్యర్థులు కింది నిబంధనలకు లోబడి మొత్తంగా మెరుగుదల కోసం పరీక్షలు రాసుకోవడానికి అనుమతి పొందవచ్చు.

- ❖ పేపరువారీ కాకుండా మొత్తం పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను మాత్రమే సమిష్టి మెరుగుదలకు అనుమతించడం జరుగుతుంది. ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరాలకు గాని, ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి గాని సమిష్టి మెరుగుదలకు హాజరు కావచ్చు. వీరు పరీక్షలకు హాజరయ్యే సమయంలో ఏ సిలబస్, ఏ పరీక్ష విధానం అమలులో ఉంటుందో దాని ప్రకారమే మెరుగుదల పరీక్షలు రాయవలసి ఉంటుంది.
- ❖ ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరాలలో లేదా ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో కలిపి సమిష్టి మెరుగుదలకోసం పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు గతంలో (తొలిసారి) అన్ని పేపర్లు రాసి పాసైన వారు, మళ్ళీ (రెండవ సారి) అన్ని పేపర్లు మెరుగుదలకోసం రాసి పాసైన సందర్భంలో తొలిసారి లేదా రెండవ సారి రాసిన పరీక్షలలో దేనిలో ఎక్కువ మార్కులు వస్తే ఆ పరీక్ష మార్కులు మాత్రమే ఎంపిక చేసుకోవాలి. అంతేగానీ రెండు పరీక్షలలో పేపరు వారీగా బాగా మార్కులు వచ్చిన (ఒక్కొక్క పేపరును) పేపర్లను ఎంచుకునే వీలు ఉండదు.
- ❖ ప్రథమ లేదా ద్వితీయ సంవత్సరాలలో లేదా ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో కలిపి సమిష్టి మెరుగుదల కోసం ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో ఒక్కో సంవత్సరానికి రెండు అవకాశాల చొప్పున మాత్రమే అనుమతించడం జరుగుతుంది. ఇది కూడా ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలు రాసి పాసైన తరువాతి నాలుగు సంవత్సరాల కాలంలో మాత్రమే అనుమతించడం జరుగుతుంది.
- ❖ పైన పేర్కొన్న రెండు విధానాలలో మెరుగుదల పరీక్షలు రాసిన విద్యార్థులు డిస్టింక్షన్ కోసం గాని, మెడల్స్ కోసం గాని బహుమతుల కోసం గాని, మెరిట్ సర్టిఫికెట్ల కోసం గాని అర్హులు కారు.

**9. పరీక్షాకేంద్రం కేటాయింపు**

విద్యార్థులు ప్రవేశ దరఖాస్తులో తెలియపరచిన చిరునామా ఆధారంగా ఆ చిరునామాకు దగ్గరగా ఉన్న పరీక్షాకేంద్రాన్ని కేటాయింపు చేయడం జరుగుతుంది. ఒకవేళ ప్రవేశ దరఖాస్తులో చూపించిన చిరునామాలో ఏమైనా మార్పు ఉన్నట్లయితే చిరునామా మార్పును దూరవిద్యాకేంద్రంలో ముందుగా నమోదు చేసుకోవలసి ఉంటుంది.

**10. పునఃప్రవేశం**

ఈ విశ్వవిద్యాలయంలో గాని మరే ఇతర విశ్వవిద్యాలయంలోగాని రెగ్యులర్ గా లేదా దూరవిద్య ద్వారా ఒక కోర్సు చేసిన అభ్యర్థులు తిరిగి అదే కోర్సులో ప్రవేశం పొందడానికి అర్హులు కారు.

**11. నమోదు చేసుకున్న కోర్సు, సబ్జెక్టుల్లో మార్పు**

ముందుగా నమోదు చేసుకున్న ఒక పి.జి. కోర్సు నుంచి మరొక పి.జి. కోర్సుకు గాని, డిగ్రీ పార్ట్-1 సబ్జెక్టులలో మార్పుకు గాని, ఐచ్ఛికాంశాలలో మార్పుకు గాని సాధారణంగా అనుమతించడం జరగదు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థి మార్చుకోవాలనుకున్నప్పుడు సంబంధిత కోర్సుల కాంటాక్టు తరగతులు ప్రారంభం కావడానికి ముందుగా మాత్రమే రూ. 500/-లు రుసుంతో అనుమతించడం జరుగుతుంది.

## 12. ఒకే సమయంలో రెండు కోర్సులలో నమోదు

దూరవిద్యాకేంద్రం నిర్వహించే కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో లేదా మరే ఇతర విశ్వవిద్యాలయంతో కలుపుని ఒకే సమయంలో రెండు కోర్సులో నమోదు చేసుకోవడంగాని, ఒకే సమయంలో రెండు పరీక్షలకు నమోదు చేసుకోవడంగాని నిబంధనలకు విరుద్ధం. అయితే తక్కువ వ్యవధి కోర్సులు అనగా ఒక సంవత్సరం కాల వ్యవధి గల సర్టిఫికెట్, డిప్లొమా, పి.జి. డిప్లొమా వంటి కోర్సులు డిగ్రీ, పి.జి. వంటి కోర్సులతో కలిపి చెయ్యవచ్చు.

## 13. కోర్సులో తిరిగి నమోదు చేసుకోవడం

దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న కోర్సులలో చేరే విద్యార్థులు కోర్సు కాలవ్యవధికి రెట్టింపు కాలంలోగా కోర్సు పూర్తి చేసుకోవలసి ఉంటుంది. అనగా రెండు సంవత్సరాల పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సు నాలుగు సంవత్సరాలలోగా పూర్తి చేసుకోవాలి. రెట్టింపు కాలంలోగా కోర్సు పూర్తి చేసుకోని విద్యార్థులు ఐదవ సంవత్సరంలో రీ రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంటుంది. ఇందుకు సంబంధించిన విధి విధానాలు కింది విధంగా ఉంటాయి.

1. రెట్టింపు కాలంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలకు నమోదు చేసుకొని పరీక్షలు రాయని పక్షంలో లేదా కొన్ని పేపర్లలో ఫెయిల్ అయిన పక్షంలో లేదా సమిష్టి మెరుగుదల పరీక్షలు రాయదలచిన పక్షంలో ఐదవ సంవత్సరంలో కోర్సు రెన్యువల్ ఫీజు రూ. 500 /-లు, సంబంధిత పరీక్ష ఫీజులు చెల్లించి పరీక్షలు రాసుకోవచ్చు.
